కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

- **వివిధ అలంకరణలో అమ్మవారి దర్శనం**

గద్వాల రూరల్, అక్టోబర్ 6 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శాకాంబరీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ సిబ్బంది మురళీధర్‌రెడ్డి,రవి ప్రకాశ్, రాజలింగం, అర్చకులు రాజు పాల్గొన్నారు.

శాకాంబరీ దేవీగా దర్శనం

ఉండవెల్లి, అక్టోబర్ 6: మండలంలోని భైరా పురం విద్యాపీఠం రాజరాజేశ్వరీదేవి అమ్మవారు ఆదివారం శాకాంబరీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అరుణహోమం, కుమారి, సువార్తి వంటి విశిష్ట పూజలు వేదపండితులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

లలితా త్రిపుర సుందరీదేవీ అలంకరణలో ..

గట్టు, అక్టోబర్ 6 : స్థానిక అంబా భవానీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారు ఆదివారం లలితా త్రిపుర సుందరీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపర మేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులోని దత్త కోటిలింగేశ్వరస్వామి ఆలయంలోని జ్ఞానాంబా దేవి అన్న పూర్ణదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు ఉదయం నుంచి ఆలయానికి పెద్దఎత్తున చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. పట్టణంలోని భవానీ మాత అన్నపూర్ణదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ఆలయంలోని శివలింగానికి పూజలు చేశారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా గట్టు అంబాభవాని మాత

శాకాంబరీ దేవీ అలంకరణలో జములమ్మ

అయిజ: అన్నపూర్ణేశ్వరీదేవీ అలంకరణలో కాళికాదేవి

శాంతినగర్‌లో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు

మల్దకల్‌లో లలితాదేవి అలంకరణలో అమ్మవారు

లలితాదేవీ అలంకరణలో..

మల్దకల్, అక్టోబర్ 6 : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిశిలా క్షేత్రంలోని లక్ష్మీదేవి అమ్మవారు, అలాగే కన్యకాపర మేశ్వర ఆలయంలో వాసవీ మాతా లలితాదేవీ అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో మండల అర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, అక్టోబర్ 6 : మండలకేంద్రంలోని పెద్ద అమ్మవారిశాలలో అదివారం వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు లలితత్రిపుర సుందరి దేవీ, చిన్న అమ్మవారిశాలలో ధనలక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులచే పంచామృత అభిషేకాలు, అష్టోత్తర, సహస్రా నామ కుంకుమార్చనలతో విశిష్ట పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు మాదం శెట్టి పాండురంగయ్య గుప్తా, రజిత్ కుమార్ శెట్టి, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సరళాదేవి, రమేశ్, సుకుమార్, సరస్వతి, రాధ, పద్మావతి, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు..

ధనలక్ష్మీదేవీ అలంకరణలో..

అమరచింత, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారు ధనల క్ష్మీదేవీ అలంకరణలోభక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలోని సామాజగన్ వాడలో ఏర్పాటు చేసిన అమ్మవారిని నిర్వాహకులు రూ. 8.21లక్షల నగదుతో అలంకరించగా, కాళికామాత ఆలయంలో అమ్మవారిని రూ.6.30 లక్షలతో అలంకరించారు.

అన్నపూర్ణేశ్వరీదేవి అలంకరణలో ..

అయిజ, అక్టోబర్ 6: పట్టణంలోని అంబాభవాని, వాసవీ కన్యకాపరమేశ్వరి, కాళికాదేవి, భ్రమరాంబిక, గుంతరామలింగేశ్వర స్వామి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. కాళికా దేవి అన్నపూర్ణేశ్వరీదేవి, అంబా భవాని మహాలక్ష్మి, వాసవీ కన్యకాపరమేశ్వరి గాయత్రీదేవి, భ్రమరాంబా దేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అవతారంలో..

వడ్డేపల్లి, అక్టోబర్ 6 : శాంతినగర్‌లోని వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు రావూరి సురేశ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే సీతారామాలయంలో అమ్మవారిని గాయత్రీ దేవి అవతారంలో అలంకరించి పూజలు చేశారు.

అమరచింత పట్టణంలో ధనలక్ష్మీగా దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి


వనపర్తి సంస్థానాధీశుడు రాజాకృష్ణదేవరావును సన్మానిస్తున్న మాజీ ఎంపీ రావుల

- **మాజీ ఎంపీ రావుల**

వనపర్తి, అక్టోబర్ 6(నమస్తే తెలంగాణ): ప్రజలంతా సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. వనపర్తి సంస్థానాధీశుడు రాజా కృష్ణదేవరావు, అతని కుమారుడు అరుద్రదేవ్‌ను ఆదివారం రావుల కలిసి దసరా నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఏడాది సంప్రదాయబద్ధంగా సంస్థానాధీశులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలపడం అనవాయితీగా వస్తుందని రావుల పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రి పూజలు ఆలయాల్లో ప్రజలు సంప్రదాయంగా నిర్వహిస్తున్నారన్నారు. దుర్గాదేవి కరుణ కటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని రావుల ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వనపర్తి పట్టణంలో పలు పుర బాధితుల ఇండ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను రావుల పరామర్శించారు. అలాగే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఇటీవల ఎంపికైన పలుస శంకర్ గౌడ్‌ను శాలువాతో రావుల సన్మానించి అభినందించారు. పట్టణంలో ఇటీవల బండారు లక్ష్మయ్య, అప్సర్, తౌఫిక్, చెన్నమ్మలు వివిధ అనారోగ్యాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన గంధం దినేశ్‌ను పరామర్శించారు. రావుల వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు రమేశ్‌గౌడ్, నందిమళ్ల అశోక్, యాదయ్య సాగర్, పరం జ్యోతి, జాంత్రు నాయక్, తిరుమల్, ఎండీ గౌస్, రమేశ్, రఘునాథ్‌రెడ్డి, మాధవరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్, అక్టోబర్ 6 : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. గద్వాల పట్టణ పరిధిలోని జమ్మిచేడుకు చెందిన రమణమ్మకు మంజూరైన రూ.60వేల విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన నర్సింహారెడ్డికి మంజూరైన రూ.14వేల చెక్కును ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండారి భాస్కర్, జంబు రామన్‌గౌడ్, రమేశ్ నాయుడు, రంగారెడ్డి, వంట భాస్కర్, కౌన్సిలర్ శ్రీనివాసులు, సతీశ్, చక్రధర్‌రెడ్డి, కుర్మన్న, నర్సింహులు, రామాంజనేయులు, తుమ్మల నర్సింహులు, కేశవ రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

గద్వాల, అక్టోబర్ 6 : మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన జనార్దన్ అనారోగ్యానికి గురైన సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ.2.50లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. ఆదివారం ఈ ఎల్‌వోసీ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటంబ సభ్యులకు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, బండారి భాస్కర్, జంబురామన్‌గౌడ్, శివరామిరెడ్డి, చక్రధర్‌రెడ్డి, దౌలన్న శ్రీకాంత్ రెడ్డి, రామాంజయులు పాల్గొన్నారు.

బీచుపల్లి అంజన్నను దర్శించుకున్న ఎంపీ

బీచుపల్లి అంజన్నను దర్శించుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఇటిక్యాల, అక్టోబర్ 6: బీచుపల్లి అంజన్నను నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదివారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు సందీపాచారి, వాల్మీకి పూజారులు పూజలు చేసి స్వామివారి ఆశీస్సులను అందజేశారు. అనంతం స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

బూరెడ్డిపల్లిలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

ధరూరు, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మండల కేంద్రంలోని కాళిమాతను, బూరెడ్డిపల్లి గ్రామంలో సవారమ్మ అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, మహిళా నాయకురాలు రాధ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331783-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రేషన్ బియ్యం పట్టివేత

- **కేసు నమోదు**

గద్వాల రూరల్, అక్టోబర్ 6 : మండలంలోని తుర్కోనిపల్లి గ్రామ సమీపంలో రేషన్ బియ్యాన్ని పట్టుకొని వాటిని తరలించే వ్యక్తులపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గద్వాల పట్టణానికి చెందిన ఎరుకలి శివకుమార్, రాముడు, చంద్రం వివిధ వ్యక్తుల నుంచి సేకరించి 20క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బొలెరోలో షాద్‌నగర్‌కు తరలిస్తుండగా శనివారం పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ సప్లయ్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

గద్వాల రూరల్, అక్టోబర్ 6 : మండలంలోని పుటాన్‌పల్లి గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఇసుక టిప్పర్ పట్టుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కొత్తకోట నుంచి గద్వాల పట్టణానికి ఎల్లస్వామి అనే వ్యక్తి ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో తేలడంతో ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీక్రాంత్ తెలిపారు.

ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్

గోపాల్‌పేటలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

గోపాల్‌పేట, అక్టోబర్ 6 : మండలకేంద్రంలో ఆదివారం సాయంత్రం ప్రధాన రహదారిపై పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ..వాహనాలు నడిపేవారు రోడ్డు నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. బైక్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 6: రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. కర్నూల్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కారులో హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్తుండగా.. సాయంత్రం 7గంటల ప్రాంతంలో బీచుపల్లీ ఆయిల్‌మిల్ వద్ద కారు టైరు పగిలి పోవడంతో జాతీయ రహదారి పక్కనున్న చెట్టుకు ఢీ కొన్నాడు. ప్రమాదంలో శ్రీనివాస్‌రెడ్డి ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. కేసున మోటు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తిక్కవీరేశ్వరస్వామి ఆలయంలో హుండీ చోరీ

అయిజ, అక్టోబర్ 6: పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయంలోని హుండీలోని నగదు చోరీకి గురైంది. పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయంలోని హుండీని శనివారం రాత్రి ఆలయంలోకి చొరబడిన గుర్తు తెలియని దుండగులు ఓ హుండీకి ఉన్న తాళాన్ని ధ్వంసం చేసి హుండీలోని నగదును దోచుకెళ్లారు. అలాగే మరో హుండీని ధ్వంసం చేసేం దుకు ప్రయత్నించగా సాధ్యం కాకపోవడంతో వెళ్లి పోయారు. దాదాపు 6నెలలుగా భక్తులు హుండీలో వేసిన నగదు, వెండి ఆభరణాలు హుండీలో ఉండే అవకాశం ఉందని ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై విజయ్‌భాస్కర్ ఆలయానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలను సేకరించారు. ఈ విషయమై ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

తిక్కవీరేశ్వరస్వామి హుండీని పరిశీలిస్తున్న ఎస్సై విజయ్ భాస్కర్

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

అలంపూర్, అక్టోబర్ 6: మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు మీ సేవ నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. దేవీ శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అలంపూర్ ఆలయాలకు వచ్చిన మంత్రిని మీ సేవ నిర్వాహకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్రాల్లో అదనపు సర్వీసులు, కమీషన్ పెంచాలని, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు వహీద్ బాషా, అజీజ్‌బాషా, గఫార్, రవికుమార్, నారాయణ, రాజు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న మీ సేవ నిర్వాహకులు

బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పామాపురం –రామకృష్ణాపురం గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 6 : మండలంలో గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న బీటీరోడ్డు పనులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదివారం పూజచేసి ప్రారంభించారు. నాటవెల్లి, పామాపురం, రామకృష్ణాపురం, అప్పరాల, ముమ్మళ్లపల్లి రోడ్డు గుంతలమయంగా మారడంతో ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి బీటీ రోడ్డు పనుల కోసం నిధులు మంజూరు చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయేజ్, బీచుపల్లి యాదవ్, శివరాములు, వెంకటేశ్, మాసన్న, రాంలాల్ నాయక్, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు సమర్పించిన కర్నూల్ కలెక్టర్

అలంపూర్, అక్టోబర్ 6: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అలంపూర్‌లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ఏపీ ప్రభుత్వం తరపున కర్నూల్ కలెక్టర్ రంజిత్ బాషా కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు, పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఈవో పురేందర్‌కుమార్, అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న కర్నూల్ కలెక్టర్ దంపతులు

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

దవాఖానలో జర్నలిస్టు శ్రీనివాసులుఆచారిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 6 : కొత్తకోట పట్టణంలో నమస్తే తెలంగాణ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసులు ఆచారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం దవాఖానకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈసందర్భంగా అతడి ఆరోగ్య విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడంతోపాటు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఉన్నారు.

అశ్వవాహనంపై ఊరేగిన శ్రీవారు

అయిజ, అక్టోబర్ 6: స్వయంభూ కట్టకింద తిమ్మప్ప(వేంకటేశ్వర) స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీవారు అశ్వవాహనంపై విహరించి భక్తులకు అనుగ్రహించారు. పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి అశ్వవాహనంపై ఆశీనులై భక్తజనులను కటాక్షించారు. భక్తుల గోవింద నామస్మరణలు, నందికోళ్ల సేవ, భాజా భజంత్రీలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీవారు ఊరేగారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను భక్తులు కనులారా చూసి తన్మయత్వం చెందారు. అలాగే మండలంలోని రాజాపురంలో కొలువైన స్వయంభూ గుంటి రంగనాథస్వామి శ్రీదేవి, భూదేవీ పల్లకీలో ఊరేగారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై విహరిస్తున్న శ్రీవారు

రావణ దహన ఉత్సవాలకు రూ.30వేల వితరణ

ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని కుమ్మరి గొ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి ఏడాది దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించే రావణ దహన ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రావణ దహన ఉత్సవాలకు అయ్యే ఖర్చు ఆగారం ప్రకాశ్ అడిగి వెంటనే రూ.30 వేలు వితరణ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా శివాలయం వద్ద దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ప్రకాశ్ ఉత్సవాల నిర్వహణకు తనవంతు సాయంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేశ్, కృష్ణయ్యగౌడ్, లచ్చిరెడ్డి, విక్రమ్, బండారి యాదగిరి, బండారి రవి, శరవంద, గోపాల్, మునగాల బాబు,కాగితాల శ్రీను, అజీమ్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి జిల్లా సహకార బ్యాంక్ బ్రాంచ్ మార్పు

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 6: ఎర్రవల్లి జిల్లాసహకార బ్యాంక్ బ్రాంచ్ మార్పు చేసినట్లు డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి మాట్లాడుతూ.. ఎర్రవల్లిలో నిర్వహిస్తున్న జిల్లా సహకార బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రస్తుత స్థలం నుంచి షేక్‌పల్లి రోడ్డు నవీన్ బిల్డింగ్‌నకు మార్చినట్లు తెలిపారు. సోమవారం జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పూజాకార్యక్రమాలు నిర్వహించి తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఎర్రవల్లి జిల్లా సహకార బ్యాంక్ పూజా కార్యక్రమాల్లో ఎర్రవల్లి, ఇటిక్యాల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా డీసీసీబీ బ్యాంక్‌లో రైతులు తమ లావాదేవీలను నిర్వహించుకోవాలని తెలిపారు.

కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం కావాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ధరూర్, అక్టోబర్ 6 : మాదిగల డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడికి అందరూ సిద్ధం కావాలని ఎంఈఎఫ్ అధ్యక్షుడు డ్యాం వెంకటన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన కలెట్టరేట్ ముట్టడికి ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, చరణ్ , రాములు , రంగస్వామి , కుర్మన్న , నర్సింహులు , కోటన్న పాల్గొన్నారు.

ఆలయంలో స్పృహ తప్పి పడిపోయిన కాంగ్రెస్ నేత

అలంపూర్, అక్టోబర్ 6: దేవీశరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, నాగర్‌కర్నూలు ఎంపీ మల్లురవి ఆలయాలకు వచ్చిన సందర్భంగా జోగులాంబ గద్వాల జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, భర్త తిరుపతయ్య హాజరయ్యారు. ఒకానొక సందర్భంలో ఆలయంలో భక్తులు ఎక్కువగా గుంపులుగా ఉన్న ప్రాంతంలో సరిత భర్త తిరుపతయ్య ఊపిరాడక కండ్లు తిరిగి పడిపోయాడు. అక్కడున్న నాయకులు వెంటనే తిరుపతయ్య చేతుల్లో తాళాల గుత్తులు పెట్టి నొక్కి పట్టడంతో కోలుకున్నాడు. పట్టణంలో సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు దవాఖానకులో తరలించారు. తిరుపతయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు నాయకుల ద్వారా తెలిసింది. ఉన్నట్టుండి ఆలయంలో తిరుపతయ్య పడిపోవడంపై నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

ఆలయంలో స్పృహ తప్పిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత భర్త తిరుపతయ్య